

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 25, జూన్ 2025 పేజీలు - 8


### రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం

## టీవీ ముక్త్ భారత్ కింద, క్షయ నివారణ పై దృష్టి కేంద్రీకరించాలి : కలెక్టర్





***నల్గొండ జిల్లా బ్యూరో***

భూ భారతిలో భాగంగా నిర్వహించచన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, టి బి ముక్త్ భారత్ కింద టిబి, (క్షయ)నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో క్షయ వ్యాధినివారణకు తీసుకోవాల్సిన చర్యల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని చెప్పారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కార్యక్రమాలు పెంచాలన్నారు. ఎరువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని హౌసింగ్ పిడిని ఆదేశించారు. వనమహోత్సవం కింద నాటే మొక్కలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌కు ఆన్‌లైన్ ద్వారా హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే వనమహోత్సవం పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, సమూహాలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఒక రోజు ఒక శాఖ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, వనమహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మంత్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, జిల్లాకు ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు తప్పనిసరిగా మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలని, అన్ని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మొక్కలు అధికంగా నాటాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక మిగతా 2లో

### రైతు భరోసా సంబరాల్లో పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరుతున్న రైతుల వాహనాలకు

## జెండా ఊపుతున్న కలెక్టర్ త్రిపాఠి

***నల్గొండ జిల్లా బ్యూరో***

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో" పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరి వెళుతున్న రైతుల వాహనాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 200 మంది రైతులు జిల్లా నుండి హైదరాబాదులో నిర్వహిస్తున్న "రైతు భరోసా" రైతు సదస్సుకు హాజరయ్యేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జే.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి అనంతరెడ్డి తదితరులు, హాజరయ్యారు.



## రైతు పక్ష పతి కాంగ్రెస్ పార్టీ

### - ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



***భువనగిరి జిల్లా బ్యూరో***

రాష్ట్రంలోని రైతులందరికి రైతు భరోసా నిధిలు కేవలం 9రోజుల్లోనే 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయినందున ధన్యవాదాలు తెలియజేస్తూ భువనగిరి ప్రిన్స్ కార్నర్ చౌరస్థాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పొత్నాక్ ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, తాంగేళ్లపల్లి రవి కుమార్, కూర వెంకటేష్, బర్రె జహంగీర్, మంగ ప్రవీణ్. కృష్ణరెడ్డి, నర్సింహా, బాంబ్ శ్రీను, కొండల్ రెడ్డి, ప్రదీప్, సలాద్దీన్, ఈరపాక నర్సింహా, ననం కృష్ణ, బిస్కోంట్ల సత్యనారాయణ, వాసు దేవ్, పిట్టల బాలరాజు, అభిద్ అలీ, రమణ, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా ద్వారా న్యాయం చేసే ప్రయత్నం చేస్తుందని అర్హులైన రైతులందరికీ తగిన విధంగా న్యాయం జరిగేలా రైతు భరోసా ద్వారా ఆదుకోవాలని నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను అర్హులైన రైతులందరికీ వారి ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో రైతు వేదిక ప్రాంగణంలో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ వర్షాకాలం వ్యవసాయానికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రైతు భరోసాను అందిస్తుందని అన్నారు. అయితే అనేక గ్రామాల్లో ఇప్పటికీ రైతు భరోసా అందలేదని పలువురు రైతులు చెబుతున్నారని ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే అధికారులు వాటిని తక్షణమే పరిష్కరించి వారందరికీ కూడా రైతు భరోసా అందించాలని ఆయన అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా ద్వారా ఒక ధైర్యం లభిస్తుందని దీనిని అర్హులైన అందరికీ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వీడియోకాన్ఫురెన్స్లో అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం చోల్లేరు రెవెన్యూ పరిధికి



సంబంధించిన పలువురు రైతులు తమకు రైతు భరోసా అందలేదని ఆయనకు వినతి పత్రాలు అందజేశారు. ఆయన అక్కడే ఉన్న అధికారులను పిలిపించి ఆ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించి వారికి కూడా రైతు భరోసా అందేలా కృషి చేయాలని కోరారు. ఆయన వెంట అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ కల్లెపల్లి శ్రీశైలం, తదితర నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేనింతే నాకు ఎవరు ఫోన్ చేయద్దు..?

వివరాలు 8లో

సూర్య

25-06-2025 బుధవారం

## నూతన కార్యవర్గం ఎన్నిక





చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ ఇస్త్రీ, డ్రై క్లీనింగ్ షాపుల యూనియన్ సమావేశం జరిపి నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య తెలిపారు. పట్టణ కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శిలుగా అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సంఘం గౌరవ సలహాదారులుగా పైళ్ల ఆశయ్య, గౌరవ అధ్యక్షులుగా చెర్కు పెద్దులు, ఉపాధ్యక్షులుగా పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, సహాయ కార్యదర్శిగా అమరోజు రాములు, బండగోని వెంకన్న, కోశాధికారిగా ఐతరాజు సైదులు, కార్యవర్గ సభ్యులుగా నా మనంది అంజయ్య, దామనూరు వెంకన్న, ఐతరాజు సత్తయ్య, వెలిమినేటి అంజయ్య, గుండెగోని సత్తయ్యలు ఎంపికైనట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మృతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ ఈరటి సావిత్రమ్మ మృతిచెందగా ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆయన వెంట పెద్దకాపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామాశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఏర్పుల వెంకటేష్, ఈరటి మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు, గుండెపురి తిరుమలేశ్, ఈరటి సతీష్, బిక్షం, బోడిగి ముత్తిలింగం, మహేల మాలేగామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండల పరిధిలోని అలవాలపురం గ్రామంలో రైతు వేదిక నందు గురువారం జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావుతో పాటు హీరోయిన్ల చైర్మన్లు పలు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ సహకార సంఘం చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బుడిగం నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరావు, ఏవో రజిని, ఏఈఓ నాగేశ్వరరావు, అదేవిధంగా కోదాడ మార్కెట్ డైరెక్టర్లు మల్లు నాగిరెడ్డి, బోలు ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.



# చిట్యాల పట్టణంలో బెల్ట్ దుకాణాలు బంద్ చేయాలి

### బీజేపీ నేత సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలో విచ్చలవిడిగా వెలిసిన మద్యం బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని ఎక్సైజ్, పోలీస్ శాఖలను తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల్లి గల్లిలో రాత్రి పగలు లేకుండా మద్యం గొలుసు దుకాణాలు నిరంతరం నడుస్తున్నాయని దీనివలన పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయాలు, ప్రార్ధన మందిరాలు, పాఠశాలల సమీపంలోనే మద్యం గొలుసు దుకాణాలు ఉండడం వల్ల మహిళలు, విద్యార్థులు తాగుబోతుల వలన అసౌకర్యానికి గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని దేవాలయకొచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చిట్యాల పట్టణంలో అర్ధరాత్రులు బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మడం వలన రాత్రుల్లో కాలనీలలో కొత్త కొత్త వ్యక్తులు సంచారిస్తున్నారని ప్రజల భద్రత విషయంలో ఆందోళన కలుగుతుందని సంజయ్ దాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్ షాపులలో నాసిరకం మద్యం అమ్మడం వలన వ్యవసాయ ఇతర కూలీలు యువత ఆ మద్యం సేవించడం వలన చిన్న వయసులోనే చనిపోతున్నారని వారి ఆరోగ్యం పూర్తిగా క్షీనిస్తుందని ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిట్యాలలో మద్యం షాపులు రాత్రి పది గంటలకు మూసివేస్తే పట్టణంలోని మద్యం బెల్టు దుకాణాలు 24 గంటలు ఎవరి అనుమతి, అండదండలతో నిర్వహిస్తున్నరు అని సంజయ్ దాస్ గౌడ్ ప్రశ్నించారు. వైన్‌షాపుల్లో దొరకని బ్రాండ్లు బీర్లు బెల్ట్ షాపుల్లో దొరుకుతున్నాయని, వైన్ షాపుల పక్కన సిట్టింగ్లు నిర్వహించాలి అంటే ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని నిబంధనలు ఉన్నాయని, పట్టణంలో ప్రజా నివాస ప్రాంతాల్లో కాలనీలలో, ఇండ్లల్లో మద్యం బెల్ట్ షాపుల్లో సిట్టింగ్లు నిర్వహిస్తూ, మద్యం ప్రియులకు ఇష్టమైన వంటలు చేస్తూ వ్యాపారం చేయడానికి ఎవరు అనుమతి ఇస్తున్నారని, ప్రజల, యువత ఆరోగ్యాలతో ఆటలాడుతున్న మద్యం బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేరని ఆయన ప్రశ్నించారు. త్వరలో మద్యం గొలుసు (బెల్ట్) షాపులు మూసివేయాలని చిట్యాల పట్టణంలోని అన్ని పార్టీల నాయకులు, మహిళా సంఘాలు యువజన, విద్యార్థి సంఘాలు కలుపుకొని ప్రత్యేక్ష ఉద్యమ కార్యాచరణ చెప్పాడుతామని మద్యం బెల్టు దుకాణాలను పూర్తిగా బంద్ చేసే విధంగా రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు, మహిళలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు.

# పది ఫలితాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



కోదాడ, మేజర్‌న్యూస్ : కాపుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-2025 సంవత్సరానికి గాను పదవ తరగతి చదివి మంచి ప్రతిభ కనబరిచి మొదటి నాలుగు ర్యాంకులు సాధించిన విద్యార్థులు బాడిషా లక్ష్మీ రూపిక, కాసాని సాయి చైతన్య, మాధవరపు సింధు, ఎలాగల వినయ్‌లకు గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు తల్లిదండ్రులైన ముత్తవరపు సుబ్బారావు, లక్ష్మమ్మల జ్ఞాపకార్ధం మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. పాండురంగారావు తన తల్లిదండ్రుల పేరిట చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ ఆర్‌డిఓ తన పిల్లలను ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదివించి అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నల్లూరి రవి, నంబూరి లక్ష్మయ్య, ముత్తవరపు వెంకటేశ్వరరావు, వీరాపునేని కొండయ్య, జిల్లపల్లి శ్రీనివాస్, బడిశా నర్సింహారావు, హనుమంతరావు, అనబత్తుల రామయ్య, సుబ్బారావు, నాగయ్య, కాసాని వీరయ్య, బాలేబోయిన సతీష్, నూకతోటి త్రినాధ్, సత్యనారాయణ యడల, కొండా సైదులు, లెక్కల శ్రీనివాస్, పెదగౌడ్ వెంకటేశ్వర్లు, పాకాలపాటి వెంకటేశ్వరరావు, గోండెబోయిన వీరబాబు, నాగులు, బజార్, దేవరాశెట్టి శ్రీనివాస్ బహుమతులు పొందిన విద్యార్థులు.

## టీవీ ముక్త్ భారత్ కింద, క్షయ నివారణ పై దృష్టి కేంద్రీకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టాలని, ప్రముఖులు మొక్కలు నాటే స్థలాన్ని ముందే గుర్తించాలని, రహదారికి ఇరువైపులా నాటే మొక్కలు, రహదారికి ఇరు వైపులా,అలాగే మీడియన్‌లో పొడవైన మొక్కలు నాటాలని, అడవుల్లో జంతువులు, పక్షులకి ఆహారంగా వచ్చే పండ్ల మొక్కలు నాటాలని, వనమహోత్సవం కార్యక్రమాన్నివిజయవంతం చేయడంలో కలెక్టర్లది ముఖ్యపాత్ర అని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గృహ నిర్మాణ, వ్యవసాయ, రెవెన్యూ, సీజనల్ వ్యాధులు, టిబి నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లా కలెక్టర్లు ఈ పథకం కింద పట్టణ స్థాయిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ను సమీక్షించాలని, అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, ఇసుక, బిల్లులు, పురోగతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిఎస్ ఆదేశించారు. వ్యవసాయం కింద రైతు భరోసా, ఎరువుల నిర్వహణను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎరువులు ఇతర జిల్లాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయించాలని, ఆయిల్ పామ్ తోటల లక్ష్యాలను సాధించాలని చెప్పారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు. అలాగే టిబి ముక్తి భారత్ కింద ప్రజలు టిబి వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర స్థాయి నుండి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరు కాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో పాటు, అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, నారాయణ అమిత్, జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖర్, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హార్టికల్చర్ డిడి అనంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# రైతు వేదిక వద్ద రైతు భరోసా సంబరాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తొమ్మిది రోజులలోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా కింద రైతులకు బ్యాంకు ఖాతాలో జమ చేసినందుకు గాను చింతపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు జరిపి పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, మాజీ ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, కాంగ్రెస్ నాయకులు రహీం, దాసరి రాజు, మాజీ కోఆప్షన్ రియాజ్, పోలే రాములు, కురుమేటి కృష్ణయ్య, గజ్జల వెంకటరెడ్డి, బండ్ల నాగయ్య పాల్గొన్నారు.

**నూతనకల్ :** తెలంగాణలో వ్యవసాయం దండుగ కాదు పండుగలా చేయాలన్న



ఆలోచనతోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణ చరిత్రలోనే తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమచేసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు నేస్తం, రైతు భరోసా సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో నిర్వహిస్తున్న వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా విడుదలకు తొలి రోజున ఏ విధంగా రైతు వేదికల ద్వారా లక్షలాది రైతుల సమక్షంలో రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నగదు జమను ప్రారంభించినట్లే చివరి రోజు చెల్లింపు కార్యక్రమాన్ని కూడా గొప్ప పండుగగా నిర్వహించినట్లు వారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ బూరెడ్డి సంజీవరెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, పాల్వాయి నాగరాజు, దిర్శనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల లింగన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల రామచంద్రయ్య, మరాఠి రామస్వామి, రాచకొండ అయోధ్య, అనంతుల లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, బంటు క్రాంతి, నకిరేకంటి మధు, గుర్రం మల్లారెడ్డి, భదావత్ భద్రగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్, బొల్క సైదులు యాదవ్, కోల శివ, ఉప్పుల మురళి యాదవ్, గంట నరేష్, పిల్లలమర్రి అశోక్, గంటా రమేష్, బిక్షం, యాదయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** హైదరాబాద్‌లోని సచివాలయం సమీపంలో గల రాజీవ్






గాంధీ విగ్రహ ప్రాంగణంలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసాలి పథకం అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయం అందించిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబురాలు కార్యక్రమానికి మిర్యాలగూడ నుంచి బయలుదేరుతున్న రైతుల బస్సును శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు ఐన అతితక్కువ సమయంలోనే దేశంలోనే మొట్ట మొదటి సారిగా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వం అని నిరూపించింది. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా 9 వేల కోట్ల రూపాయలు అందించి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అని మరోసారి నిరూపించింది అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# దోమల నివారణకై స్ప్రే

*భువనగిరి జిల్లా బ్యూరో*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 23వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ రామలింగం వివిధ వార్డులలో పర్యటించి ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది. వార్డు వార్డులో అనగా వార్డు నెం.2, 5, 8, 9, 22 లలోయందు తడి చెప్తా అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది.ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం మరియు నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది.దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు, ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు శానిటరి ఇన్స్‌పెక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌బిఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : అర్హులైన వారు జాతీయ కుటుంబ ప్రయోజన ఫండు (ఎన్ఎఫ్‌బిఎఫ్)కు దరఖాస్తు చేసుకోవాలని మర్రిగూడ తహశీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ తెలిపారు. ఎన్ఎఫ్‌బిఎఫ్ పథకానికి 18 నుండి 59 సంవత్సరాల లోపు కుటుంబ పెద్ద మరణిస్తే 20వేల గ్రాంటు మంజూరు అవుతుందని తెలిపారు. ఏప్రిల్ 12 2017 తర్వాత మరణించిన వారు ఆపద్బంధు పథకం పొందని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. బ్యాంకు ఎకౌంటు, డెత్ సర్టిఫికెట్ జిరాక్స్ పత్రాలతో తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### భువనగిరి మండలానికి 2 కోట్ల 57 లక్షల

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు

### - చిక్కుల వెంకటేశం



*భువనగిరి జిల్లా బ్యూరో*

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెరువుతో మండలంలోని పలు గ్రామాలకు ఎస్సీ జనాభా ప్రాతిపదికన భువనగిరి మండలానికి రెండు కోట్ల 57 లక్షల నిధులు మంజూరు కావడం జరిగింది. ఇట్టినిధులు మండలంలోని 22 గ్రామాలకు లబ్ది జరగనుంది. పలు గ్రామాలలో ఎస్సీ జనాభా ప్రాతిపదికన ఇట్టి నిధులను మంజూరు చేయడం జరిగింది. ఇట్టి నిధులతో ఆయా ప్రాంతాలలో ఉన్నటువంటి సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించుకో వచ్చని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. నిధులు మంజూరుకు కృషిచేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చలో హైదరాబాద్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సేవాలాల్ మహారాజ్ వారి వారసులుగా రేపు 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ, కరపత్రం ఆవిష్కరణ ముఖ్య అధితిగా అడవిదేవులపల్లి మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ధనవాత్ బాలాజీనాయక్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితుల దృశ్య మనమందరం ఈ యొక్క మహాసభను భారీ ఎత్తున, జాతి ఐక్యత కొరకు, జాతికి జరుగుతున్న నష్టాన్ని గుర్తించుకొని తరిలో వెళ్ళవలసిన అవశ్యకత ఉన్నది. ఈరోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన జాతికి 12% రిజర్వేషన్ కల్పించకుండా ఈ రాష్ట్రంలో దాదాపు 40 లక్షల ఓట్లు కలిగి ఉన్న లంబాడీలను రాష్ట్ర చట్టసభలో ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా గిరిజన జాతిని అవమానిస్తున్న సందర్భంగా రేపు జరగబోయే సేవాలాల్ సేన మహాసభకు బంజారాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు ప్రకాశ్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు వీరనాయక్, వినోద్ నాయక్, దస్రు నాయక్, అనిల్, కృష్ణ, శ్రీను, దత్తు, రాందాస్, అమ్మ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు అల్పాహారం పంపిణీ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి ఆధ్వర్యంలో మంగళవారం రిటైర్డ్ ఉపాధ్యాయులు చావా వీరభద్రరావు ఆర్థిక సహకారంతో 92వ జన్మదినాన్ని పురస్కరించుకుని 300 మంది పేదలకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ చేపట్టిన కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడం వలన మనిషిగా మనవంతు బాధ్యతను నిర్వర్తించినట్లు అవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో బట్టు మధు, సత్యనారాయణరెడ్డి,షేక్ యూసూఫ్, పూర్ణచంద్రారెడ్డి,చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, విశ్వనాథ్, బసవ కోటేశ్వర రావు,కొణతం ఆదిరెడ్డి, బాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్థలకు బానిస కావద్దు.. వాటిని నిషేదించాలి : ఎస్ఐ విష్ణుమూర్తి



కనగల్, మేజర్‌న్యూస్ : యువత మత్తు పదార్థలకు బానిసలు కావద్దని వాటిని నిషేదించాలని కనగల్ ఎస్ఎచ్ఓ విష్ణుమూర్తి అన్నారు. మంగళవారం యాంటి డ్ర గ్స్ వీక్ 2025 అవగాహన సమావేశంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గంను ఎంచుకుని చదువుల్లో రాణించాలన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులతో పాటు మంచి అలవాటులను అలవర్చుకోవాలని సూచించారు.మత్తుకు బానిసలుగా మారితే బంగారు భవిష్యత్తు ప్రశ్నర్థాకంగా మారుతుందని వివరించారు. అనంతరం విద్యార్థులచే ప్లకార్డులు,స్లోగన్‌రైటింగ్ కాంపిటీషన్‌లను నిర్వహించారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపికచేసి బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో పద్మ, కానిస్టబుల్‌లు రవీందర్‌రెడ్డి, జాన్సీ, భవాని, శాలిని, ప్రిన్సిపల్ థామస్, మోడల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా దాడిని ఖండించాలి

### వామపక్షాలు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఇరాన్ పై అమెరికా దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. వామపక్షల ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరాన్‌లో అణుబాంబులు ఉన్నాయనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాల పై, సంపదపై దాడులు చేస్తున్నదని ఆరోపించారు. అమెరికా ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు స్పష్టంగా అణు బాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని, తమ ఆధిపత్యం కోసం ఇరాన్ పై యుద్ధం చేస్తున్నదని విమర్శించారు. ట్రంప్‌కు ఐక్యరాజ్యసమితి శాంతి నోబెల్ బహుమతి ఇచ్చిందని, కానీ అతనికి యుద్ధ పిశాచి బహుమతి ఇవ్వాలని ధ్వజమెత్తారు. ప్రపంచంలో ప్రస్తుత జరుగుతున్న పరిణామాలు చూస్తే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉన్నదని చెప్పారు. యుద్ధాల వలన ప్రాణ, ఆస్తి, సంపద నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వలన నిత్యవసర వస్తువులు, చమురు ధరలు పెరుగుతాయని వీటి ప్రభావం సామాన్యులపై పడుతుందని చెప్పారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ పాల్గొన్నారు.

## పదిమంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించిన ఎంఈఓ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలను పదిమంది విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాల జీరో ఎన్రోల్మెంట్ కలదు. ఈ



పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడంతో పాటు మధ్యాహ్న భోజన ఏజెన్సీని నియమించడం జరిగింది. అందరూ కోరుకున్న విధంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడంతోపాటు మంచి విద్యార్హత కలిగి అనుభవమున్న ఉపాధ్యాయులు నియమించడం జరిగింది. కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్, సిఆర్‌పి నరసయ్య అంగన్వాడి టీచర్ గ్రామ యువకులు పాల్గొన్నారు. అనంతరం యాదగిరిపల్లి, లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన మండల విద్యాధికారి బాలునాయక్.

## తడిపొడి చెత్త పై వార్డు ప్రజలకు అవగాహన




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : వందరోజుల పచ్చదనం పరిశుభ్రత ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 7వ వార్డులో మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు ప్రజలకు తడి,పొడి చెత్త వేరుచేయు విధానం,ఎరువు తయారీ విధానం, డెంగ్యూ,మలేరియా వ్యాధుల పట్ల అవగాహన ర్యాలీ తీసి,ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని అవగాహన కల్పించారు.నిరుపేద మహిళలను గుర్తించి ఎస్‌జిహెచ్ సంఘాలు ఏర్పాటు చేయుటకు వీధి వ్యాపారులకు సిఐజి గ్రూపులు ఏర్పాటుకు చేయుటకు మెప్మా ఆర్పీలు సర్వే నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు, ఎస్‌జిహెచ్ సభ్యులు, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



హాలియా, మేజర్‌న్యూస్ : పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తూ మంగళవారం రామడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ, ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, వట్టికోటి శ్రీనివాస్, ఆవుల యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి గిరి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మత్తు పదార్థాల గురించి అవగాహన

### - ఎస్ఐ ముత్తయ్య



నందికొండ, మేజర్‌న్యూస్ : మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా బీసీ గురుకుల విద్యార్థులకు స్థానిక ఎస్ఐ ముత్తయ్య అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల తీసుకోవడం వలన జరిగే నష్టాల పై అవగాహన కల్పిస్తూ అవి సమాజానికి ప్రమాదం అని అన్నారు. మత్తు పదార్థాల ద్వారా జరిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించి జరిగినది. స్త్రీలను, పెద్దవారిని గౌరవించడం చిన్న పిల్లలను ప్రేమించడం నేర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బత్తుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్ మాతృమూర్తి బత్తుల యశోద ఇటీవల మృతి చెందగా మంగళవారం వారి చిత్రపటానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, నాయకులు మందడి సోమిరెడ్డి, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, కొచ్చర్ల బాబు, రేసు వెంకటేశ్వర్లు, బత్తుల విజయ్ కుమార్, శీలం మహేష్, మల్లయ్య, మృతురాలి కుటుంబ సభ్యులు బత్తుల జనార్ధన్ గౌడ్, భార్గవ్, శివకుమార్ పాల్గొన్నారు.



### ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం

## రాష్ట్ర 8వ మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర 8వ మహాసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ యండి సజ్జనార్ ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. హైదరాబాద్‌లోని బాగ్ లింగపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆర్టీసీ ఉద్యోగులను ఆత్మీయంగా సన్మానించి మెమోంటో అందజేసారు. ఆ తర్వాత బీసీ ఆర్టీసీ ఉద్యోగుల యొక్క పలు డిమాండ్స్‌కి సంబంధించిన వినతి పత్రాన్ని ఉద్యోగులు బీర్ల అయిలయ్యకి అందిచారు.

## రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు





మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వానకాలం సీజన్‌కి సంబంధించి రైతు భరోసాను విజయవంతంగా రైతుల బ్యాంకు ఖాతాలలో విజయవంతంగా జమ వేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆనందోత్సవాన్ని రైతులతో ముఖాముఖిగా మాట్లాడడం జరిగిన నేపథ్యంలో రైతులందరూ రైతువేదికల ద్వారా మండల అధికారులతో వీక్షించినారు. ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాదగోని నరసింహ గౌడ్, పాలకూరి యాదగిరి, వహీద్, కొంపెల్లి మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, రైతులు మక్కెన కోటేశ్వరరావు, ఆళ్ల రాజు, జాల వెంకటేష్, యాదయ్య, నాంపల్లి కృష్ణ వీరమల్ల అశోక్, యాదయ్య వెంకట్ రాములు, లాలయ్య రామలింగం, మధుసూదన్ రెడ్డి రమేష్, మల్లారెడ్డి లోకయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో టిపిసిసి పిలుపు మేరకు రైతు భరోసా అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు చిత్రపటాలకు మంగళ వారం సాయంత్రం పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు చౌదరి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, నూనెముంతల వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్‌లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పురుగుల నర్సింహా, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్, పల్లపు సమ్మయ్య, బయ్యని రాజు, పోలినేని స్వామి రాయుడు, శేఖరా చారి, బందెల రవి, మహిళా కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, కురిమిళ్ల ప్రమీల, సోమనర్స మ్మ, ఉయ్యాల అంజయ్య, ఎడ్ల భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను అమ్మితే కఠిన చర్యలు

### – మునుగోడు ఇంచార్జి ఎంపీడీవో మేకల విజయభాస్కర్

### – పలు కిరాణా షాపులలో ముమ్మర తనిఖీలు

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ కవర్లను అమ్మితే కట్టిన చర్యలు తీసుకుంటాం అని మునుగోడు ఇంచార్జి ఎంపీడీవో మేకల విజయభాస్కర్ పలు దుకాణదారులను హెచ్చరించారు. మంగళ వారం మండల కేంద్రంలోని పలు కిరాణా షాపులు, కూరగాయ దుకాణా లలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం ఉన్నందున, దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు, ఇతరత్రా ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు అమ్ముతున్నారనీ విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం నిబంధనలకు విరుద్ధంగా అమ్మిన దుకాణ యజమానులకు జరిమానాలు విధించి, రూ.13000 వసూలు చేశారు. అలాగే షాపుల నందు ఉన్న ప్లాస్టిక్ కవర్లను గ్రామపంచాయతీ అధికారులు జప్తు చేశారు. ఆయన వెంట తనిఖీలో మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి, మునుగోడు గ్రామపంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందిరమ్మ గృహాలను రిసర్వే చేయాలని

## కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కలెక్టర్‌కి పిర్యాదు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామంలో మొదటి విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ గృహాలను రిసర్వే చేయాలని మంగళవారం మునుగోడు కాంటెస్ట్ ఎంఎల్‌ఏ అభ్యర్థి మాధగొని వెంకటేశ్వర్లు నల్గొండ జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ గృహాలలో అవకతవకులు జరిగాయని ఆరోపించారు. ఇట్టి విషయము చండూరు ఆర్డీవో, మండల అభివృద్ధి అధికారికి, మండల పంచాయతి అధికారికి ఇటీవల ఫిర్యాదు చేశామన్నారు. తక్షణమే మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ గృహాలను రిసర్వే చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. నిజమైన లబ్ధిదారులు ప్రస్తుతం పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి కాకుండా భూములు ఉన్నవారికి, షాపులున్న వారికి, సిటీలో లగ్జరీగా ఉండే వారికి మంజూరు చేశారని వాపోయారు. అధికారులు వారికి ఇష్టారీతిన వ్యవహరించి అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. నిజమైన నిరుపేదలకు లబ్ధి చేకూర్చలేదని ఆవేదన వ్యక్తీ చేశారు. వెంటనే నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని చేకూర్చాలని పిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం

### టోల్ ఫ్రీ నెంబర్ 1908



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ ది రెయిన్‌బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో చింతపల్లి పోలీసు ల ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణతో ఉండాలని, అదేవిధంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వారు విద్యార్థులకు సూచిం చారు. మీ గ్రామాలలో ఎవరైనా మత్తు పదార్థాలు సేవించిన అమ్మిన మీకు తెలిసిన సమాచారం పోలీసులకు తెలిపాలని పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 1908 సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ ఖాజా నవాజ్, చింతపల్లి పోలీసులు సాయి, సత్యం, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు చెక్కల శంకర్, సత్యనారాయణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చ నలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారా ధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికా చార్యులు, అర్చకులు ఆరుట్ల అనిల్ కుమారాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజిం చిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకిం చి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామ లింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియూ ఆధ్వర్యంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు మంగళవారం ఎంపీడివో కార్యాలయంలో సూపరిండెంట్ సుభానికి సమ్మె నోటీస్‌ను అంద చేశారు. కార్యక్రమంలో వెంకటి, వెంకటేశ్వర్లు, శ్రీను, సుధాకర్, సత్యం, మరియమ్మ పాల్గొన్నారు.



# రైతుల కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్

## గుట్టలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ రైతు భరోసా డబ్బులను ఒకేసారి వారి అకౌంట్లో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లను రైతుల అకౌంట్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలోని ఒక కోటి 49 ఎకరాల సాగుభూమి చేస్తున్నటువంటి రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా మరణం ఉందని హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం వారి శ్రేయస్సు కోసం పని చేస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రధానంగా రైతు శ్రేయస్సు ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. రైతుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని అన్నారు. అందులో భాగంగా రైతులకు రైతు భరోసా డబ్బులను రాష్ట్రంలోని అర్హులైన రైతులందరికీ ఒకేసారి వారి అకౌంట్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. నిరంతరం రైతుల కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, నాయకులు మంగ సత్యనారాయణ, ఎరుకల హేమేంద్ర గౌడ్, హేమాల ఎలేందర్ రెడ్డి, గుండు నరసింహ గౌడ్, బరిగే రామచందర్ బూడిద భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించని

# కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ నిబంధనలు పాటించని కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు ఎంఈవోను కోరారు. మంగళవారం డివైఎఫ్ఐ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఇందిరా నరేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలను ఎంఈవో తనిఖీ చేయాలని, విద్యా హక్కుచట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండల విద్యాధికారి సైదా నాయక్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలని, పాఠ్యపుస్తకాలు అమ్మకుండా చేయాలని, అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమించాలని, ఫిట్‌నెస్ కలిగిన బస్సులను నడపాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత లేని ప్రైవే ట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షుడు రామాల అనిల్, పట్టణ కమిటీ సభ్యులు రాజేష్, గోపి,సాయి పాల్గొన్నారు.



# మంత్రి ఉత్తమ్ సహకారంతో వార్డులో ప్రజల అవసరాలను తీరుస్తాం



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించి నూతన మంచినీటి బోర్డు వేయించి ప్రజల అసవరాలను తీరుస్తామని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్,నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ సైదాలు అన్నారు.మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ అశోక్ వార్డు ప్రజలు తడిపోడి చెత్త వేరుచేయు విధానం,హోం కంపోస్టులపై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో వార్డు అధికారి నాగేశ్వర రావు, విజయలక్ష్మీ, మున్సిపల సిబ్బంది,మెప్మా సిబ్బంది, సూపర్‌వైజర్ శ్రీనివాస్, వార్డు ప్రజలు రఫీ,నాగుల్ మీరా, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, సోమయ్య, హైమా వతి,నరేష్,పద్మ,నాగమణి, రవి, జానీ పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్: యువత డ్రగ్స్‌కు దూర ంగా ఉండాలని ఎస్ఐ చలిగంటి నరేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని కల్మల్‌చెర్వు చౌరస్తా నందు మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనపై పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా డ్రగ్స్‌కు అలవాటు పడితే పోలీస్‌వారికి సమాచారం అందించాలని కోరారు. గ్రామాలను డ్రగ్స్, గంజాయి ర హిత గ్రామాలుగా మార్చుకోవాలన్నారు. డ్రగ్స్ సేవించడం వలన యువత నిర్వీర్యం అవుతుందని తెలిపారు. కార్యక్ర మంలో ఏఎస్ఐ జగన్, జబర్దస్ కళాకారుడు కర్తానందం, హెడ్ కానిస్టేబుల్స్ లక్ష్మీనరసయ్య, అక్బర్, కానిస్టేబుల్ ప్రశాంత్, అవినాష్, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, కృష్ణ, ఈశ్వరచారి, గురులింగం పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి

## – సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

## – ముగిసిన సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరరు. మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలోని ఎస్ఎన్‌డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సిపిఎం నియోజవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ముగిశాయి. రెండో రోజు మంగళవారం పార్టీ నిర్మాణం పై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డితో కలిసి ఆయన బోధించారు. మధ్యాహ్నం జాతీయ మహాసభల ముసాయిదా తీర్మానంపై రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికలు నిర్వహించడంలో విఫలమైందని చెప్పారు. ఎన్నికల నిర్వహించాలని హైకోర్టు సూచించిన కాలయాపన చేస్తుందని ఆరోపించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఎర్రజెండా కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో సంస్థగతంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానికంగా ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు చేయాలన్నారు. సమస్యలతో పాటు వర్గ పోరాటాలు చేయాలని చెప్పారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి చైతన్యపరచాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ శాఖలను బలోపేతం చేయాలని కోరారు. కార్యకర్తలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవినాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 2025 పాలిసెట్.... కౌన్సిలింగ్ ప్రారంభం

## ప్రిన్సిపల్ సిహెచ్.నరసింహారావు

నల్గొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో డిప్లమా కోర్సుల్లో చేరేందుకు పాలిసెట్ 2025 కౌన్సిలింగ్ ప్రారంభం కానున్నదని, రాష్ట్ర పాలిసెట్ 2025 ఎంపీసీ స్ట్రీమ్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు రెండు విడతలగా ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నామని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. నరసింహారావు తెలిపారు. విద్యార్థులు తేదీ సమయం ఆన్లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్టర్ చేసుకున్న సమయంలో సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుందని, సర్టిఫికెట్ల పరిశీలన నల్గొండ పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని హెల్ప్‌లైన్ సెంటర్లో కౌన్సిలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు సర్టిఫికెట్లను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. షెడ్యూల్ ఈనెల 24 నుండి 28 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కొరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని, 26 నుండి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుందని ఈనెల 26 నుండి జులై ఒకటవ తేదీ వరకు ఆప్షన్లను ఎంపిక చేసుకోవచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



హుజూర్‌నగర్‌రూరా ల్,మేజర్‌న్యూస్: జూలై 09న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ఏఐటియూసి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో కార్మిక వ్యతిరేక పాలన కొనసాగుతుందని, మోడీ వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కోట్లాది మంది కార్మికులు పాల్గొని నిరసన తెలియజేయాలని ఆయన కోరారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికులుక తీరని అన్యాయం చేస్తుందన్నారు. అనంతరం ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్, ఏఐటియూసి నాయకులు జక్కుల శ్రీనివాస్, గొల్లగోపు వీరేశం, ములకలపల్లి రాము, జక్కుల రమణ పాల్గొన్నారు.

# రైతు సంబరాల కార్యక్రమం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్: పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, సిఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలో రైతు సంబరాల కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి బాణా సంచాకాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి రాపోలు నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం 9 రోజులలో 9వేల కోట్ల రూపాయాలను రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులను జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్, సందీప్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, చిన్న సీతారాంరెడ్డి, ఆదిరెడ్డి, కృష్ణారావు, శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్‌సైదులు, రమాదేవి, వినోద్, ఆకారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# నేనింతే నాకు ఎవరు ఫోన్ చేయద్దు..?

## - హౌసింగ్ ఏఈ తీరు పట్ల ఇందిరమ్మ లబ్ధిదారుల ఆందోళన...!

## - లబ్ధిదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న హౌసింగ్ ఏఈ..?

## - ప్రవర్తన మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం : లబ్ధిదారులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతుందనీ ఇందిరమ్మ లబ్ధిదారుల నుంచి తీవ్ర విమర్శలు వెలువెత్తున్నాయి. మునుగోడు మండలంలో పనిచేస్తున్న హౌసింగ్ ఏఈ దురుసుతనంతో లబ్ధిదారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు సంబంధిత హౌసింగ్ ఏఈ కి ఫోన్ చేస్తే నాకు ఎవరు ఫోన్ చేయొద్దు గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేయండి అని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. ఊరికే నాకెందుకు ఫోన్ చేస్తున్నారని ఇందిరమ్మ లబ్ధిదారుల పట్ల దురుసుతనంతో మాట్లాడడంతో ఇందిరమ్మ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గూడు లేని నిరుపేదలకు గూడు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసింది. కానీ హౌసింగ్ అధికారుల తీరు బాగోలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఎవరు చెప్పుకోవాలో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డట్టు తెలుస్తుంది. మంగళవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ లబ్ధిదారునికి, హౌసింగ్ ఏఈకి మధ్యన జరిగిన సంభాషణ తీవ్ర రసాభాసగా మారి మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనియాశంగా మారింది. హౌసింగ్ ఏఈ నాకు ఎవరు ఫోన్ చేయొద్దు అంటే ఎందుకు ఫోన్ చేస్తున్నారని లబ్ధిదారుల పై మండిపడడం గమనార్హం. మీరు ఎవరు ఫోన్ చేయడానికి అనడంతో లబ్ధిదారులు తీవ్రంగా మండిపడుతున్నారు. దీంతో అధికారీ, లబ్ధిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంలో ఆయన తీరు కొట్టొచ్చినట్లు కనిపిస్తుందనీ పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల పథకం మండల హౌసింగ్ ఏఈ తీరుతో నిరుపేదలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. గూడు లేని నిరుపేదలకు మంజూరు అయిన ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన హౌసింగ్ ఏఈ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నారు. వెంటనే తమ వైఖరిని మార్చుకుని ప్రజలకు అనుగుణంగా ఉండాలని పలువురు లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఎవరు ఫోన్ చేసినా పొంతన లేని సమాధానం చెబుతూ ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన ఏఈ, ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించడం చాలా బాధాకరం అని వాపోతున్నారు.

***తమ ప్రవర్తన మార్చుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం***
***బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ***



మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న హౌసింగ్ ఏఈనీ వెంటనే బదిలీ చేసి లబ్ధిదారు లకు న్యాయం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన తీరు పట్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని వాపోతున్నారు. హౌసింగ్ ఏఈ తీరు మార్చుకోక పోతే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని చెబుతున్నారు. ఇకనైనా జిల్లా, మండల అధికార్లు స్పందించి ఇందిరమ్మ లబ్ధిదారుల పట్ల దురసుగా ప్రవర్తిస్తున్న హౌసింగ్ ఏఈనీ బదిలీ చేయాలని వేడుకుంటున్నారు.

# ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం

## డిఆర్డిఓ పిడి వై.శేఖర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని డిఆర్డిఓ పిడి వై.శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోనీ గ్రామ సంఘాలకు (సంఘబంధం), నూతన పాలక వర్గం సభ్యులకు ఏర్పాటు చేసిన అధ్యక్ష కార్యదర్శులకు, కోశాధికారిల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులు అందరు కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అదే విధంగా ప్రతి చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పొదుపు, అప్పులు సక్రమంగా చేసుకోనీ సంబంధిత పుస్తకాలు రాసుకోవాలన్నారు. సమావేశానికి ప్రతి సంఘం సభ్యురాలు తప్పకుండా హాజరు ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామాలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమముల గురించి వివరించారు. అలాగే సేర్ప్ ద్వారా అందిస్తున్న పెసెన్స్ గురించి తేలిజేసినారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మోహన్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపీడీవో మేకల విజయ బాస్కర్, ఏటీఎం దాసరి మైసేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి పంతంగి రాధ, బోయపర్తి యాదమ్మ, సిసిలు శ్రీనివాసులు, అంజయ్య, శంకరయ్య, మల్లేశ్వరి, నాగలక్ష్మి, ఉమ, మండల సమాఖ్య అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ రాణి, దుర్గ పాల్గొన్నారు.

# శుభ్రం చేయిస్తున్న మాజీ కౌన్సిలర్

***భువనగిరి జిల్లా బ్యూరో***

భువనగిరి పట్టణంలో 8వార్డులో మున్సిపల్ సిబ్బంది చెత్త చెదారం తీపిస్తూ మట్టి పోయిస్తున్న కౌన్సిలర్ పంగ రెక్క స్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల అయిన మొహర్రం నెలలో వస్తుంది. షియా ముస్లింలు ఈ పండుగను దైవప్రవక్త ముహమ్మద్ మనవళ్ళు హసన్ మరియు హుస్సేన్ ల త్యాగాలను స్మరించుకుంటూ జరుపుకుంటారు అని అన్నారు. ఈ పండుగలో పీర్లను ఊరేగించడం, నిప్పుల గుండం తొక్కడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి అని అన్నారు. హిందువులు కూడా ఈ పండుగలో పాల్గొంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయిన సబితా గోపాల్, ఇట్టబోయిన కృష్ణ, మహమ్మద్ రిజ్వాన్, ఆశీఫ్, కూర శివ, కూర శ్రీధర్, మున్ని, బాలమణి, పోషాలు, అనిత, రాజు, మున్సిపల్ సిబ్బంది జవాన్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రజత, రవి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# హోటళ్లను తనిఖీ చేసిన మున్సిపల్ సిబ్బంది



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పలు హోటల్‌లను మున్సిపల్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను ఆదేశాల మేరకు శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ శ్రవణ్ సిబ్బందితో కలిసి హోటల్స్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూటల్, దాబాలలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను విక్రయించరాదని నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వినియోగదారులకు రుచి, శుచి, శుభ్రత కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. నిబంధనలను ఎవరైనా అతిక్రమించినట్లయితే అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు సురేష్ సిబ్బంది ఉన్నారు.

# ఉదార స్వభావం చాటిన చెరుకు లింగం గౌడ్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇందుర్తి మేటిచందాపూర్ గ్రామానికి చెందిన ఊరుపక్క మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని చిన్మయి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ చికిత్స పొందుతున్న మల్లయ్యను పరామర్శి తక్షణ ఆర్థిక సహాయంగా 10000 రూపాయలు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఆయన వెంట నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నాగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఐతగొని అశోక్, రావుల గిరి, లపంగి బిక్షం, శివ ఊరుపక్క ముత్యాలు ఉన్నారు.

## గాంధీ భవన్‌లో జై బాపు, జై భీమ్

# కో ఆర్డినేటర్ల సమావేశంలో ప్రమోద్

***భువనగిరి జిల్లా బ్యూరో***



జై బాపు జై భీమ్ కోఆర్డినేటర్ల సమావేశమునకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, ఏఐసిసి రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథన్, సిడబ్ల్యూసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం, అశ్వరావుపేట, జై బాబు జై భీమ్ జై సబిదాం కోఆర్డినేటర్, భద్రాచలం కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.